APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 101 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

# పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

- సీఐఐతో 3 దశాబ్దాలుగా అనుబంధం
- దిల్లీ సీఐఐ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉంది
- భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదు
- ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా
- నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది



**అమరావతి**

విశాఖలో నవంబర్‌లో జరగనున్న సీఐఐ సదస్సులోనే ఎస్క్రో ఖాతాను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలందరికీ ఈ ఖాతా నుంచే నేరుగా రాయితీలు, ప్రోత్సాహకాలను చెల్లిస్తామని స్పష్టం చేశారు. గతేడాది నిర్వహించిన సదస్సులో ఈ హామీ ఇచ్చామని గుర్తు చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ఖాతాను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా దిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో తనకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు - మిగతా 3లో



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు



## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

- అందరూ కట్టుబడి పని చేయాలి
- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీడీపీని సాంకేతికంగా బలోపేతం చేయాలి
- వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి

**అమరావతి**

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని - మిగతా 3లో



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు

- స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం
- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు



## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై వివరణ
- దిల్లీలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురుతో సమావేశం
- దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయి
- ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది

**అమరావతి**

దిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని - మిగతా 3లో

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత




- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు
- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని వ్యాఖ్య



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## ప్రజా ఆరోగ్యం కోసం “ జోష్”..!!




జిల్లాలో ఘనంగా ‘టీబీ ముక్త్ భారత్ అభియాన్’ – ‘జోష్’ బృందాల ప్రారంభం.

....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

# ప్రజా వేదిక ద్వారా... దళిత సంఘాలకు వెలుగు..!!



.....జిల్లా పరిపాలనలో నవ శకం ఎస్సీ, ఎస్టీ సమస్యలకు ప్రత్యేక వేదిక

......ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసినందుకు అధికారులకు దళిత సంఘాల ప్రతినిధుల కృతజ్ఞతలు

.....ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ కలెక్టర్, అధికారులకు దళిత నేతల హర్షం

......ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ‘ప్రజావాణి’ -- 159 అర్జీల స్వీకరణ

**పుట్టపర్తి, అక్టోబర్ 08 తెలుగు స్వరం.**





శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి పరిష్కరించేందుకు జిల్లాలో తొలిసారిగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసినందుకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్యతో పాటు సంబంధిత అధికారులకు దళిత సంఘాల ప్రతినిధులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కరించేందుకు ఈ వేదిక దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. తమ సమస్యలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపడతారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులు, డీవీఎంసీ, హెచ్ఆర్సీ సభ్యులు తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి మొత్తం 159 అర్జీలు వచ్చాయి. వీటిపై తక్షణమే తగిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఎండార్స్‌మెంట్ జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి వారు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ కొండయ్య,ఎస్డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,కదిరి ఆర్డీఓ కలావతి,మడకశిర ఆర్డీఓ ప్రసన్నలక్ష్మి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏజు చిన్నది టార్గెట్ పెద్దది...

# దటీ ఈజ్ ధీరజ్...!!

స్టూడెంట్స్ లాంగ్వేజ్ పై... లేటెస్ట్ “గంధం “టెక్నాలజీ..!!

....15 ఏళ్లకే స్టార్టప్ స్థాపించి.. ఇప్పుడు విద్యార్థుల కోసం సాంకేతిక వేదిక

....గోరంట్ల ఎస్ఏపీఎస్ కళాశాలలో పైలట్ టెస్టింగ్ ప్రారంభం

....వెబ్‌సైట్ ప్రారంభించిన.....డీఐఈఓ ఎన్. చెన్నకేశవ ప్రసాద్

.....బ్రోచర్ ఆవిష్కరించిన డా. ఎ. సూర్యనారాయణ

......ధీరజ్‌ను ఘనంగా సన్మానించిన కళాశాల యాజమాన్యం




## ఈ బడికీ ఎన్ని బాధలో...!!

......పి. శివరం ప్రాథమిక పాఠశాల నాడు నేడు నిధులు ఏమైనట్లు.

.....అర్ధాంతరంగా ఆగిపోయిన మరుగుదొడ్లు, ప్రహరీగోడ. పాఠశాలలోకి విష పురుగులు సంచారం.

..... భయాందోళనలో విద్యార్థులు......రోడ్డు ప్రక్కనే బహిర్భూమికి బాలికలు.

**అమరాపురం అక్టోబర్ 8 తెలుగు స్వరం.**





మండల పరిధిలో పి. శివరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అనేక సమస్యలు వేధిస్తున్న కూడా డబ్బులు ఉన్నవారు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తుంటే, నిరుపేదరిక కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదువు కోసం పంపిస్తున్నారు. గతంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా బాల బాలికలకు మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, వంటగది, త్రాగునీటి వసతి ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన కూడా ప్రస్తుతం మరుగుదొడ్లు ప్రహరీ గోడ అర్ధాంతరంగా ఆగిపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేక ముళ్ళకంపల్లోకి మరియు రోడ్లపైనే విద్యార్థులు బహిర్భూమికి వెళ్లే పరిస్థితి వచ్చినట్లు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. వంటగదికూడా సక్రమంగా లేదని అందులో విషపురుగులు అప్పుడప్పుడు కనిపిస్తుంటాయని విద్యార్థులు భయాందోళనలకు గురి అవుతున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. పాఠశాల ప్రక్కలోని త్రాగునీటి కోసం ప్రత్యేక సంపును ఏర్పాటు చేశారు గానీ దానికి మూత వేయకుండా అలానే వదిలివేయడంతో తెలిసి తెలియని వయసులో ఉన్న విద్యార్థులు ప్రమాదవశాత్తు ఆడుకుంటూ వెళ్లి పడే అవకాశాలు ఉన్నాయని తక్షణం అధికారులు మూత బిగించాలని తదితరులు కోరుచున్నారు. ప్రస్తుతం విద్యార్థులకు చదువుకోవడానికి ఏర్పాటుచేసిన భవనంలోనే నాడు నేడు పనుల నిమిత్తం తీసుకుని వచ్చిన మెటీరియల్స్ వేయడంతో విద్యార్థులు ఆరుబయటే చదువుకునే పరిస్థితి నెలకొన్నది.దీనిపై అధికారులకు అనేకసార్లు విన్నవించిన కూడా పనులు పూర్తి చేయకుండా అధికారులు దీనిపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ దీనిపై స్థానిక మండల విద్యాధికారి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. గతంలో నాడు నేడు కు సంబంధించిన నిధుల వివరాలు తనకు తెలియదని ఆయన సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంచి వసతులతో కూడిన విద్య బోధన అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుంటే అనేక పాఠశాలలో అధికారుల నిర్లక్ష్యం మరియు పర్యవేక్షణ లేని కారణంగా అర్ధాంతరంగా పనులు ఆగిపోతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. దాంతో నాడు నేడు నిధులు ఎక్కడ పోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అదేవిధంగా ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై ప్రధానికి సీఎం తెలియజేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఏపీలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని చంద్రబాబు పేర్కొన్నారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా ప్రధానికి చెప్పారు. విశాఖకు మెట్రోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించిన మోదీ సేవలను కొనియాడారు. సీఎం, పీఎంగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను మోదీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందించారు.

అంతకుముందు చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంపై దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామన్న సీఎం ఆ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చొరవ తీసుకోవాలని అమిత్? షాను విజ్ఞప్తి చేశారు.

**నిధుల కొరత రాకుండా చూడండి**

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. రూ.30,000ల కోట్లతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్–అమరజీవి జలధార పనుల వివరాలను అందజేశారు. పోలవరం పనుల పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి, జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం పేర్కొన్నారు. పోలవరం నిర్మాణానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో 95 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఆర్? పాటిల్?కు చంద్రబాబు వివరించారు. తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా జేజేఎం–అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులకు నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చూడాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు నదుల అనుసంధానం పైనా చర్చించారు.

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్?ఆర్? అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యంత కీలకమని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర తీర ప్రాంత అభివృద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు ప్రాజెక్టుపైనా దృష్టి సారించాలన్నారు. తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని అమిత్? షాకు చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఏపీలోని వాణిజ్య పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు

ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు.



ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై తీర్పు మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికలను విడతల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అనేది పంచాయతీరాజ్, మున్సిపల్? యాక్ట్? ప్రకారం 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని అనిల్ చంద్ర పునేఠా తెలియజేశారు.

"ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశాం. రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధం." – అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల కమిషనర్

# కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

**శ్రీకాకుళం :** కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది. మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండే భూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలో మొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగా పిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి



అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈ ద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులు తగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వుల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు. పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలి మొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.

## నెల్లూరు మేయర్ అభ్యర్థి ఖరారు...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరానికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకముందే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును పార్టీ తరఫున అధికారికంగా ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైసీపీ ప్రకటించిన మొట్టమొదటి మేయర్ అభ్యర్థి ఆనమే.ఆనం కుటుంబంలో చాలా కాలం క్రితమే చీలిక వచ్చింది. ఆనం విజయ్ కుమార్ రెడ్డితో ఇతర సోదరులకు సంబంధాల్లేవు. విజయ్‌కుమార్ రెడ్డి చాలాకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి ఫిరాయించడంతో, నెల్లూరు రూరల్ బాధ్యతలను జగన్ ఆయనకే అప్పగించారు. అటు ఆనం విజయ్‌కుమార్ రెడ్డి సతీమణి అరుణమ్మ గతంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆనం కుటుంబానికి నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాత పరిచయాలు, బలమైన క్యాడర్ బలం కార్పొరేషన్ పోరులో పార్టీకి ఉపయోగపడుతుందన్న లెక్కలతోనే జగన్ ఈ ముందస్తు ప్రకటన చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నెల్లూరు వైసీపీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గాల మధ్య సమన్వయం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ఎవరి వాదన వినకుండా ఆనం విజయ్ కుమార్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నగరంలోని ఇతర వర్గాల ఆశావహులు, ద్వితీయ శ్రేణి నేతలు ఏ మేరకు సహకరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీడీపీ తరఫున నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ, రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా చక్రం తిప్పుతూ క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు సాధించారు. ధీకార పక్షాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక, అంగబలాన్ని సమకూర్చుకోవడం వైసీపీకి పెను సవాలే. అంతర్గత గ్రూపు విభేదాలను చక్కదిద్దకుండా, రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.

## పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం" అని చంద్రబాబు తెలిపారు.

**పరిపాలనలో కృత్రిమ మేధస్సు**

"రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీకు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం.

పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశాం. విశాఖను ప్రపంచంలోనే అత్యంత సుందరమైన నగరంగా తీర్చిద్దేలా ప్రణాళికలు. రాష్ట్రాభివృద్ధికి బిల్డ్ ఏపీ నినాదాన్ని ముందుకు తెచ్చాం. ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం. భారత్ అభివృద్ధి ఇప్పుడిప్పుడే మరింత వేగం పుంజుకుంది. మరో 15 ఏళ్లలో నూతన భారత్‌ను చూస్తాం. మోదీ నాయకత్వంలో ఇండియా గ్రోత్ అన్‌స్టాపబుల్. పెట్టుబడులతో రండి, ఫలాలు అందుకోండి." –

## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ చెప్పారు. వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్? దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్?తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్?లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రజా ఆరోగ్యం కోసం " జోష్"..!!



**పుట్టపర్తి,అక్టోబర్,08: తెలుగు స్వరం** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సౌజన్యంతో అక్టోబర్ 8, 2026న 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా 'జోష్' (ఆరోగ్యం కోసం సంయుక్త బృందం) బృందాల జాతీయ, జిల్లా స్థాయి ప్రారంభోత్సవం మరియు 'టీబీ రహిత పంచాయతీల' సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.గురువారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇంచార్జ్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సునీల్ కుమార్, డి.టి.ఓ డాక్టర్ అనుపమ జేమ్స్, ఎమ్.ఓ.డి.టి.సి డాక్టర్ జె. ప్రణయ్ మరియు టీబీ విభాగ సిబ్బంది హాజరయ్యారు.జిల్లా స్థాయిలో 'టీబీ ముక్త్ భారత్' కమిటీని ఖరారు చేస్తూ, క్లాస్–× బ్లాక్ నోడల్ అధికారుల నేతృత్వంలో 10 మంది సభ్యులతో కూడిన ' జోష్ ' బృందాలను రంగంలోకి దించారు.మై భారత్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ , వైద్య కళాశాలలు మరియు టీబీ విజేతల భాగస్వామ్యాన్ని సమన్వయం చేసేలా డి టి ఓ జిల్లా యువజన అధికారి మరియు స్థానిక ఎన్సిసి కమాండింగ్ అధికారులకు అధికారిక ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పంచాయతీ అధ్యక్షులు, మేయర్లు మరియు అవార్డు పొందిన పంచాయతీల సర్పంచులు/ప్రధాన్లను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది.క్లాస్–× నోడల్ అధికారులు, జోష్ బృంద సభ్యులందరూ 100% జోష్ మొబైల్ అప్లికేషన్‌లో నమోదు పూర్తి చేసుకునేలా, అలాగే అవగాహన/శిక్షణ సెషన్లను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు.జోష్ బృంద సభ్యులకు క్షేత్రస్థాయి విధుల్లో ఉపయోగపడే ఫీల్డ్ కిట్లు, గుర్తింపు కార్డులు మరియు సమాచార, విద్యా, ప్రచార సామగ్రిని అందజేశారు.ప్రధాన వేదిక వద్ద హై–స్పీడ్ ఇంటర్నెట్, ఆడియో–విజువల్ సిస్టమ్స్ మరియు హైబ్రిడ్ స్ట్రీమింగ్ సదుపాయాలను చీ×జ ద్వారా పక్కాగా ఏర్పాటు చేశారు.జిల్లాను త్వరలోనే టీబీ రహిత జిల్లాగా మార్చడానికి అధికారులు, వాలంటీర్లు మరియు ప్రజలు పునరంకితం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు పిలుపునిచ్చారు.

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె రూ.75 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల విలువైన స్త్రీ నిధి రుణాలను, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని, దీని ద్వారా సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వివరించారు. "గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది" అని అనిత అన్నారు. రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'ఈగల్ టీమ్స్' ఏర్పాటు చేశామని, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## దాహం తీర్చాలంటూ రోడ్డెక్కిన బుళ్ళేపల్లిగ్రామమహిళలు.

రోడ్డుమీదికి ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన గ్రామ ప్రజలు.

అధికారుల హామీతో విరమించిన ప్రజలు.




**అమరాపురం అక్టోబర్ 8, తెలుగు స్వరం,** మండల పరిధిలోని బసవనపల్లి గ్రామపంచాయతీ బుళ్ళేపల్లి మహిళలు ప్రజలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారి మీదకు విచ్చేసి రోడ్డుపై బైఠాయించి త్రాగునీరు అందించే వరకు విరమించే ప్రసక్తి లేదని నిరసన కార్యక్రమాన్ని గురువారం తెల్లవారుజామునే వాహనాల రాకపోకలు లేకుండా అడ్డగించారు.గ్రామంలో నడుస్తున్నటువంటి బోరు ఉన్నట్లుండి ఆగిపోవడంతో, అధికారులకు చెప్పినపట్టించుకోనందున గ్రామ ప్రజలంతా ఏకమై రోడ్డు పైన బైఠాయించారు. త్రాగునీటి ఎద్దడిని నివారించడానికి ట్యాంకర్లు కూడా అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ఎవరికి చెప్పాలో తెలియని స్థితిలో ప్రజలు నిరసన కార్యక్రమాన్ని తెలియజేసినట్లు వారు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శిరాజేష్ కు చరవాణి ద్వారా తెలియజేసిన ఫలితం మాత్రంశూన్యమన్నారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి తొమ్మిది గంటల దాకా రోడ్డుపై ముళ్ళ కంపలు వేసి అమరాపురం,మడకశిర ప్రధాన రహదారి పై నిరసన చేపట్టడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఈ విషయం స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో రామారావు, గ్రామ కార్యదర్శి రాజేష్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ మనోహర్, రఘు తదితరులు త్రాగునీటి కోసం బైఠాయించిన ప్రజలతో సమస్య పరిష్కరిస్తామని తెలియజేసిన ఫలితం రాకపోవడంతో పట్టు స్థానిక గ్రామ కార్యదర్శి పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణం గ్రామానికి త్రాగునీటి ట్యాంకర్లు ఏర్పాటుతోపాటు బోర్ లో చిక్కుకున్న మోటార్ రిపేర్ చేయడానికి తక్షణం కృషి చేస్తామని గ్రామంలో తాగునీటి ఎద్దడి తీర్చే వరకు ప్రత్యేక ట్యాంకర్ ఏర్పాటుతోపాటు ఉన్న బోరు రిపేరీ చేయించేవరకు ఇక్కడే ఉండాలని గ్రామ కార్యదర్శికి ఎంపీడీవో రామారావు ఆదేశించడంతో గ్రామ ప్రజలు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

## పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎస్సీలకు 5 కౌన్సిలర్ వార్డులు కేటాయించాలి

20 నుండి 28 వార్డులకు పెంపు - జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్....

కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధ్రి



**పుట్టపర్తి, అక్టోబర్ 08 (తెలుగు స్వరం) :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో గతంలో 20 వార్డులు ఉండేవి. ప్రస్తుతం ప్రభుత్వం వాటిని 28 వార్డులుగా పెంచింది. పెరిగిన వార్డులకు అనుగుణంగా ఎస్సీ జనాభా దామాషా ప్రకారం 5 కౌన్సిలర్ వార్డులు కేటాయించాలని జిల్లా దండోరా, ఎంఆర్పీఎస్ అధ్యక్షులు సి.గంగాధ్రి డిమాండ్ చేశారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 28 వార్డులకు గాను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం ప్రస్తుతం కేవలం రెండు వార్డుల్లో మాత్రమే రిజర్వేషన్ ఉంది. వాటికి అదనంగా మరో మూడు వార్డులు పెంచి మొత్తం 5 వార్డులు ఎస్సీలకు కేటాయించాలని కోరారు.ఈ మేరకు జిల్లా ఎంఆర్పీఎస్ నాయకుల కమిటీ ప్రత్యేకంగా సమావేశమై తీర్మానం చేసింది. ఎంఆర్పీఎస్ నాయకుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఎస్సీల జనాభా లెక్కల ప్రకారం వార్డుల సంఖ్యను 5కి పెంచాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు ఆంజనేయులు, ఎం.నాగన్న, నరసింహులు, సాయిప్రసాద్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నాగరాజు మృతికి సిఐటియు నాయకులుసంతాపం



**నంబులపూలకుంట, అక్టోబర్ 8 తెలుగు స్వరం (బ్యూరో)** నంబులపూలకుంట మండల సిఐటియు నాయకుడు నాగరాజు ఆకస్మికంగా గుండెపోటుతో గురువారంమృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ సిఐటియు జిల్లా కార్యదర్శి జిఎల్ నరసింహులు మృతుడు నాగరాజు స్వగృహం వంకమద్దిలోమృతదేహాన్ని సందర్శించి మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ లాంచలాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి స్వామి రెడ్డి ఈశ్వర్ రెడ్డి గంగిరెడ్డి చిన్న మల్ రెడ్డి జగన్ శివన్న, వేమన్న, రామ్మోహన్ బాబ్జాన్ తదితరులు ఉన్నారు.

## పీఎం సూర్య ఘర్ పై ప్రజలకు అవగాహన




**సోమందేపల్లి, అక్టోబర్ 8 తెలుగు స్వరం:** మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని గురువారం విద్యుత్ శాఖ ఏడి శేషగిరి, ఏ ఈ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించేందుకు రూఫ్‌టాప్ సోలార్‌ను వినియోగించుకో వాలని వినియోగదారులను ప్రోత్సహించారు. రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థ, సబ్సిడీ సోలార్ ఏర్పాటు వాటి ఉపయోగాలను వివరించారు. ఆసక్తి ఉన్న వినియోగదారులకు సహాయం అందించేందుకు స్కీమ్ కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ లు రామకృష్ణ సూరి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులపై నిర్బంధ చర్యలు నిలిపివేయాలి

**సీఐటీయూ నాయకులు రమేశ్, కమల్‌భాషా డిమాండ్**



**గోరంట్ల అక్టోబర్ 8 తెలుగు స్వరం:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే నిలిపివేయాలని సీఐటీయూ నాయకులు రమేశ్, కమల్‌భాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు గోరంట్లలోని గ్రామ వార్డు సచివాలయంలో ఉద్యోగులకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. సచివాలయ ఉద్యోగులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, సస్పెన్షన్లను ఎత్తివేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల హక్కులను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వీరాపురంనకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభించిన కూటమి నాయకులు.

**అభినందించిన గ్రామం ప్రజలు.**




**అమరాపురం అక్టోబర్ 8 తెలుగు స్వరం,** మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో వీరాపురం గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పిస్తూ అధికారులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోమండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి తదితరులు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. దాంతో గ్రామం ప్రజలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిని అభినందించారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, నాయకులు రఘు,డీలర్ రమేష్,శివకుమార్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీనికి ఎమ్మెస్ రాజుకి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి వీరాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు వీరాపురం గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏజు చిన్నది టార్గెట్ పెద్దది... దట్ ఈజ్ ధీరజ్...!!

**గోరంట్ల, అక్టోబర్ 8, తెలుగు స్వరం** విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా, చురుకుగా మరియు సాంకేతికత ఆధారంగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువ ఆవిష్కర్త గంధం ధీరజ్ రూపొందించిన 'క్విజ్‌క్వెస్ట్' ప్రశ్నోత్తర అభ్యాస వేదికకు ఎస్ఏపీఎస్ ప్రభుత్వ సహాయ జూనియర్ కళాశాల, గోరంట్లలో పైలట్ కార్యక్రమంగా శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ ఎన్. చెన్నకేశవ ప్రసాద్ క్విజ్‌క్వెస్ట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అలాగే ఎస్ఏపీఎస్ ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ గారు క్విజ్‌క్వెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంధం ధీరజ్ క్విజ్‌క్వెస్ట్ పనితీరును వివరించి, విద్యార్థులతో ప్రత్యక్ష ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఒకేసారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, వెంటనే ఫలితాలను తెలుసుకోవడం, తమ ప్రతిభను అంచనా వేసుకోవడం, అధ్యాపకులు విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం వంటి సదుపాయాలను ప్రదర్శించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే విద్యార్థులకు ఉపయోగపడే వినూత్న సాంకేతిక వేదికను రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యారంగంలో సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగించాలన్న ధీరజ్ ఆలోచనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యార్థులకు ఉపయోగపడే పరిష్కారాలను రూపొందిస్తూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఎస్ఏపీఎస్ వ్యవస్థాపకులు కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తి, చురుకుదనం మరియు పోటీతత్వాన్ని పెంపొందించడంలో క్విజ్‌క్వెస్ట్ వంటి వినూత్న ప్రయత్నాలు ఉపయోగపడతాయని తెలిపారు. యువత సాంకేతికతను సమాజానికి, విద్యారంగానికి ఉపయోగపడే విధంగా వినియోగించడం అభినందనీయమని పేర్కొంటూ ధీరజ్‌ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ మాట్లాడుతూ, క్విజ్‌క్వెస్ట్ పైలట్ పరీక్షకు తమ కళాశాల వేదిక కావడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకుల నుంచి లభించే సూచనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ వేదికను మరింత మెరుగుపరచుకోవచ్చని అన్నారు. విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చే ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్విజ్‌క్వెస్ట్ ద్వారా ప్రత్యక్ష ప్రశ్నోత్తర పోటీ నిర్వహించి, విద్యార్థుల స్పందనను పరిశీలించారు. పైలట్ కార్యక్రమం ద్వారా వాస్తవ తరగతి గది వాతావరణంలో క్విజ్‌క్వెస్ట్ పనితీరు, విద్యార్థుల భాగస్వామ్యం, అధ్యాపకుల అనుభవం తదితర అంశాలను పరిశీలించి, వారి సూచనల ఆధారంగా అవసరమైన మార్పులు, మెరుగుదలలు చేయనున్నట్లు గంధం ధీరజ్ తెలిపారు.తన ప్రయత్నానికి సహకరిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. చెన్నకేశవ ప్రసాద్ కి, ఎస్ఏపీఎస్ వ్యవస్థాపకులు కె. లక్ష్మీనారాయణ కి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సూర్యనారాయణ కి, అధ్యాపకులు మరియు విద్యార్థులకు ధీరజ్ కృతజ్ఞతలు తెలిపారు.కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు గంధం ధీరజ్‌ను అభినందిస్తూ, క్విజ్‌క్వెస్ట్ మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించి విద్యార్థులకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## గోరంట్లలో పేదలకు కడుపునింపుతున్న అన్నా క్యాంటీన్

**భారీగా తరలివచ్చిన ప్రజలు**




**గోరంట్ల అక్టోబర్ 8 తెలుగు స్వరం:** పేద ప్రజలకు కడుపునిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో మంత్రి సవిత సొంత నిధులతో గోరంట్లలో ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌కు గురువారం విశేష స్పందన లభించింది. క్యాంటీన్ ప్రారంభించిన మూడో రోజునే సుమారు 1,000 మంది నిరుపేదలు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు రూ.5కే భోజనం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నాయకులు నిమ్మల శ్రీధర్, పాలసముద్రం సింగిల్‌విండో అధ్యక్షులు చంద్ర, అచ్యుత్ నాయుడు తదితరులు పాల్గొని ప్రజలకు భోజనం వడ్డించారు. గోరంట్ల పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పేద ప్రజలకు తక్కువ ధరకే కడుపునిండా భోజనం అందించాలనే లక్ష్యంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## సొంత నిధులతో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్

**గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా-- మాజీ సర్పంచ్ సూర్యనారాయణ**



**పెనుకొండ అక్టోబర్ 8 తెలుగు స్వరం:** పెనుకొండ మండల పరిధిలోని గుట్టూరు గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణ తన సొంత నిధులతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందప్ప, టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## పరిగిలో రైతులకు అండగా 50 శాతం సబ్సిడీతో పశువుల దాణా

**పరిగి పంచాయతీ పరిధిలో పంపిణీ**



**పరిగి, అక్టోబర్ 8 తెలుగు స్వరం:** మంత్రి సవిత ఆదేశాల మేరకు పరిగి మండలం పరిగి పంచాయతీ పరిధిలో రైతులకు పశు దాణాను పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పశుపోషణ ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించేలా ప్రోత్సహిస్తున్నామని టీడీపీ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. సోమనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బాలాజీ, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, సోమప్ప, సంజీవరాయప్ప, పరిగి మండల జనసేన కన్వీనర్ సురేష్, రైతులు, చీణూా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుకొండలో ఒంటికాలిపై నిలబడి గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన



**పెనుకొండ అక్టోబర్ 8 తెలుగు స్వరం:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు గురువారం పెనుకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఒంటికాలిపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**రీసర్వే పూర్తితో 570 పాసుపుస్తకాలు మంజూరు**



**గోరంట్ల అక్టోబర్ 8 తెలుగు స్వరం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమం గోరంట్ల మండలం పాలసముద్రం రెవెన్యూ గ్రామంలో పూర్తికావడంతో 570 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరయ్యాయి. మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గురువారం గోరంట్ల తహసీల్దార్ ఆధ్వర్యంలో రైతులకు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ మధు నాయక్, ఎంపీడీవో కమలాభాయ్, మండల టీడీపీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి రైతులకు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, 5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్, సింగిల్‌విండో అధ్యక్షులు బెల్లలచెరువు చంద్ర, రవిమోహన్, బీజేపీ, జనసేన మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సంతోష్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881